సంఘజీవి

...మధురాంతకం రాజారాం.....

మంచి కబురు గానివ్వండి, చెడు కబురు గానివ్వండి, పెదవిదాటిన తర్వాత అది పెన్నానే లంఘించగల దంటారు. పెన్నానే దాట గలిగి నప్పుడు కమలాకరం ద్వారా పద్మా

పతికి తెలిసి, పద్మావతి ద్వారా ఎదురింటి సుందరమ్మక్కకు, ప్రక్కయింటి పార్వతమ్మ పిన్నికి తెలిసిన కబురు వాయువేగంతో చిలవలు పలవలుగా వీధి వీధంతా అల్లుకపోవడంలో ఆశ్చర్యమేముంది?

వీనుల విందుగా ఒక పాటను వినిపించి, ఆ పాటకు అనుబంధంగా తలనొప్పిమందు కొనుక్కోమని హితవు జెప్పే సిలోను రేడియో ప్రసారం లాంటి ప్రచారం ఎదురింటి సుందరమ్మక్కది! "విన్నావా రంగమ్మత్తా! మరీ...పద్మావతికట, పది పదిహేనురోజుల్లో ఒక వంటలక్క అత్యవసరమట! ఎందుకూ అనండి! అదేం ప్రశ్నండీ, వచ్చే అతిథులకు కాఫీలు, ఫలహారాలు ఆఫీసు గదిలోకి సరపరా చేయిస్తూ, వాళ్ళకు లభ్యం కావలసిన ఆదరణ మర్యాదలో ఎలాటి లోపమూ జరక్కుండా చూచుకోవలసిన బాధ్యత తన భుజాలపైన వుండగా, ఆవిడ వంట గదిలో గంజి వార్చుతూ కూచుంటే ఎలా జరుగుతుందండీ, మీ పిచ్చిగానీ! ఆవచ్చే అతిథి తాశీల్దారు గావచ్చు. లేదా ఏ పంచాయితీ బోర్డు ప్రెసిడెంటో కావచ్చు. అదీ కాదంటావా ఎం. యల్. ఏ గారి బావమరిదికి తోడల్లుడి ప్రేలు విడిచిన మేనల్లుడైనా గావచ్చు" అంటూ ఆమె ప్రతివాక్యం చివరా ఏ సింధుభైరవో, ఏ అఠాణానో, లేదా ఏ హిందూస్థానీ కాఫీయో ఆలాపించి, చిట్టచివర "విషయ మేమిటంటే రంగమ్మత్తగారూ! ఆవిడ భర్తగారికి ప్రమోషను రాబోతున్నదట! 'అట' ఏమిటండీ అపశకునంలాగా! వచ్చేసినట్టే లెక్కట!" అంటూ అసలు సంగతికి రంగులు పూసి, మెరుగులుదిద్ది గాలిలోకి వదిలేసింది!

నలుగురైదుగురు బిడ్డలతో వేగుతూ, తాలూకాఫీసులో పని చేస్తున్న భర్తకూ, మరిదికీ వేళకు సరిగా వంటలూ, వడ్డనలూ నిర్వర్తింపవలసి వున్న సుందరమ్మకంటే ప్రక్కయింటి పార్వతమ్మ పిన్ని బాగా తీరుబడివున్న మనిషి! కొడుకులూ, కోడళ్ళూ కాపురం చక్కబెట్టుకుంటూ వుండగా, యిక సంసారంలో మనకేంపని అన్నట్టు నాళం వారి వీధిలో ఈ కొననుంచీ ఆ కొనదాకా దిగినకడప ఎక్కకుండా ప్రతి యింటికీ వెళ్ళిరావడం ఆమె అనుదిన కార్యక్రమం. పోస్టుమేన్ పొరుగూళ్ళ నుంచి వచ్చిన వుత్తరాల్ని ఎవరివి వాళ్ళకు అప్ప జెప్పుతాడు, పార్వతమ్మ స్థానికవార్తల్ని యింటింటికీ చేరవేస్తుంది. కాదంటే ఒక చిన్న తేడా లేకపోలేదు. అతడు కొలువుచేసేది రూకలకు! ఈమె యిల్లిల్లూ తిరిగేది ప్రొద్దుపోకడకు!

"ఐనా అదృష్టమంటే అలా వుండాలి."

పార్వతమ్మచేత అదృష్టంగా భావింపబడుతున్నదేది? ఆ అదృష్టం యివ్వాళ ఎవర్ని వరించింది? అన్న ప్రశ్నలకు జవాబుకోసం ఎదుటివాళ్ళు తనవైపు కుతూహలంతో చూస్తుంటే, వాళ్ళల్లో ఉత్కంఠ రగులుకోడానికి నాలుగైదు క్షణాలు తెరపియిచ్చి మళ్ళీ ప్రారంభించేది పార్వతమ్మ.

"ఉద్యోగంలో చేరి అయిదారేళ్ళయినా కాలేదు. అప్పుడే ప్రమోషనా! అందులోనూ ఆ డిపార్టుమెంటులో. వినడానికే అబ్బురంగావుంది. గుమస్తాగా వున్నంతకాలం అతడు సైకిలుతోనే సరిపెట్టుకున్నాడనుకో! కానీ యికమీదట ఆఫీసరు హోదాకు, సైకిలుకు ఎక్కడి కెక్కడి చెప్పు! అందుకని కమలాకరం సైకిలమ్మేసి మోటార్ సైకిలు కొనుక్కోబోతున్నాడట! ఇక రేడియో కొన మేమో తప్పనిసరి! అంతేనా ఇంట్లో టెలిఫోను లేకపోతే క్షణ సాగుతుందా పిన్నిగారూ అం పద్మావతి! అవును మరి! ఎల సాగుతుంది? భర్త ఆఫీసులోకూచు 'అలోమదీరా' అంటే, యిట యింట్లోనుంచీ ఈవిడ...".

"అలో మదీరా ఏమిటండీ పిన్ని గారూ, మక్కామదీనా లాగా 'హాలో మైడియర్' అనాలి."

"అదేమిటోనమ్మా, ఆ చోద్యాల నాకేం తెలుస్తాయి?" అంటూ అమాయకత్వం ప్రకటించి ప్రమోషనురాగానే కమలాకరం యింట్లో తీసుకరానున్న మార్పుల్ని గురించి తను పద్మావతిని వుబుకించి తెలుస కున్న విషయాలన్నింటినీ ఏకరువ పెట్టసాగేది పార్వతమ్మ.

విస్తృతరంగంలో, విరివిగా కొనసాగుతున్న ఈ ప్రచారంవల్ల కలిగిన సద్యఃఫ లాలు యిటు పద్మావతికీ, అటు కమలాకరానికీ అమందానందాన్ని కలిగించాయి. వీధిలో ఎదురైనప్పటికీ పెదవికదిపి పల రించడమే బ్రహ్మాండమైన రిటయిర్డు సబ్ కలెక్టరు రాజాద్రిరావు నాయుడుగారు కమలాకరం ఆఫీసుకు వెళ్తుండగా కిటికీలో నుంచీ చూచి "ఏమిటోయ్ కమలాకర ఈ మధ్య కనిపించడమే మానేశావే! తీ కైనప్పుడు యిలా రాగూడదూ! ఏదైనా మాట్లాడుతూ కూచోవచ్చు, ప్రొద్దుపోయి చావడం లేదయ్యా పాడూ!" అన్నారు. అదే వీధిలో కాపురముంటున్న డిప్యూటీ తాశిల్దా చిదానందం, సైకిలుపైన వెళ్తున్నవాడు కమలారరం యింటిముందర ఆగి, ఏమ జోయ్ కమలాకరంగారూ! పైవారం క్లబ్బు కార్యవర్గాన్ని కొత్తగా ఎన్నుకోబోతున్నా రన్న సంగతి మీకు తెలుసుగదూ! నామట్టుకు నేను రెండేళ్ళు సెక్రటరీగా పనిచేశాను. నాతల బొప్పికట్టింది. మీ కభ్యంతరం లేక పోతే నేను సెక్రటరీగా మీపేరు ప్రతిపాదింప దలచుకుంటున్నాను. ఏమంటారు? -" అన్నాడు. ఎన్నడూ లేనిది, ఎదురింటి శ్రీమన్నారాయణ పండుగా పబ్బమూగానీ మామూలు రోజున కమలాకరాన్ని భార్యా సహితంగా తీసుకెళ్లి విస్తరి వరహాచేసే విందు భోజనం పెట్టాడు!

కమలాకరానికి ఆశ్చర్యం కలిగింది! ఐతే

★ సంఘజీవి ★

తన హోదా రిటయర్డు సబ్ కలెక్టరుగారితో ఖాతాఖానీ వేయడానికి తగినంతవరకూ పెరిగిందన్నమాట! రిక్రియేషన్ క్లబ్బుకు కార్యదర్శిత్వం నెరప గలిగినంతవరకూ పెరిగిందన్నమాట! లోలోపల అసూయవున్నా, ఎదుటివాడు తనకు తప్పని సరిగానయినా గౌరవించక తీరనంతవరకూ పెరిగినదన్నమాట!

'ఘనోన్నతస్మి, ధనోన్నతస్మి' అనుకోబోయాడు కమలాకరం!

'ఆ ప్రమోషను కాస్తా వచ్చేంతవరకూ అగకూడదటయ్యా' అంది అంతరాత్మ.

'పోనీ, అలాగేలే! ఇప్పుడేం తొందర' అనుకున్నాడు కమలాకరం.

గాలిలో తేలిపోతూ కమలాకరం యింట్లో ప్రవేశించేసరికి, పద్మావతి ద్వారబంధాలకు ఎలాంటి తెరలు వ్రేలాడదీయాలన్న తీవ్రతలో లీనమైవుంది. ఆమె ఆలోచనకు అంతరాయం కలిగించడ మెందుకని కమలాకరం నిశ్శబ్దంగా కుర్చీలో కూర్చున్నాడు.

అర్థనిమీలిత నేత్రాలతో, గోడకానుకుని ఆలోచిస్తూ నిల్చున్న పద్మావతి పెదవులపైన శుక్ల పంచమినాటి లేతవెన్నెల్లా ఓ హాసరేఖ మెరిసిపోతూ వుండడం కమలాకరానికి కనిపించింది. కారణ మేమిటా అని అతడూ ఆలోచిస్తూనే వున్నాడు. ఇంతలో పద్మావతి వున్నటుండి పక్కున నవ్వేసింది!

"ఏమిటి పద్మా?" అన్నాడు కమలాకరం.

పద్మావతి ఉలికిపడి "మీ రెప్పుడొచ్చారు?" అంది.

"నేనిప్పుడే వచ్చానుగానీ, నువ్వెందుకు నవ్వావో చెప్పవూ" అన్నాడు కమలాకరం.

"అదిగాదండీ! లోకపు తీరును తలచుకుంటే ఎవరికైనా నవ్వేవస్తుంది."

"ఆ లోకపుతీ రెలాటిదో నన్నూ తెలుసుకోనివ్వు మరి!"

"ప్రక్కింటి సరోజమ్మ వుందిగదండీ! ఆవిడ పుట్టింటినుంచీవస్తూ ఓ డిజైనపుస్తకం పట్టుకొచ్చింది. 'ఈ పుస్తకాన్ని తీసుకెళ్తాను సరోజా! ఒకటి రెండు డిజైన్లు కాపీ చేసుకుని మళ్ళీ ఇచ్చేస్తాను' అన్నాను. 'రేపు తీసుకెళ్దువులే, మాపు తీసుకెళ్దువులే' అంటూ నాలుగైదురోజులు జరిపేసింది. ఆ తరువాత నే నడగడం మానుకున్నాను. ఈ రోజువుదయం ఆవిడ వచ్చి 'మరే మనుకోకు వదినా! ప్రక్క వీధిలో ఎవరో ఈ పుస్తకాన్ని తీసుకెళ్ళి ఇప్పుడే తెచ్చియిచ్చారు. అవసర మున్నంతవరకూ దీన్ని నీ దగ్గరే వుంచుకో' అని చెప్పి వెళ్ళింది."

"ఇందులో నవ్వడాని కేముంది పద్మా?"

"లేకేం వుంది! నేను ప్రతిరోజూ ఆసరోజమ్మ కూతుర్ని అడిగి తెలుసుకుంటూనే వున్నాను. అపిల్ల 'పుస్తకం అలమారాలో వుందత్తయ్యా! నేనిప్పుడు గూడా చూచాను' అంటుంది. ఆ అయిదేళ్ళ పిల్లకింకా అబద్ధాలు అలవాటుకాలేదు కదండీ మరి!" అంటూ మళ్ళీ నవ్వేసింది పద్మావతి.

"ఐతే నువ్వీక మీదట ఏ వస్తువు కోసంగానీ యిరుగింటి వాళ్ళనీ, పొరుగింటి వాళ్ళనీ, ప్రాధేయపడవలసిన అవసరం లేదేమో పద్మా! కాకితో కబురంపినా వాళ్ళే స్వయంగా తెచ్చియివ్వగలరనుకుంటాను" అన్నాడు ఇంచుక విస్మయంతో కమలాకరం.

"కానీ ప్రపంచకంలో అందరూ సరోజమ్మలాంటి భోళా మనుషులేవున్నారటండీ! అబ్బో, నోటితో మాటాడుతూ నొసలితో వెక్కిరించే వాళ్ళెంతమంది! కొళాయి దగ్గరనుంచీ నేను నీళ్ళు తెచ్చుకుంటున్నప్పుడు చూడాలి వీళ్ళ ముఖాలు! కత్తివేటుకు నెత్తురు చుక్క కనిపించదనుకోండి! అవలా పాలిపోవడం ఎందుకంటారు?"

"అసూయ పద్మా అసూయ!" అన్నాడు కమలాకరం! "ఐతే 'అసూయ' అనేది ఎదుటి వాళ్ళని హింసించే ఆయుధంగా ఎన్నడూ వుపకరించలేదు. అది ఎవరికి వాళ్ళనే చెసదినే వ్యాధి. అందుకు నువ్వు మరేం బెంగపెట్టుకోకు పద్మా! కుళ్ళేవాళ్ళ ముందరే కులకాలన్నారు..."

2

జీవితం మానవు డాశించినంత సాఫీగానే గనుక జరిగిపోతే ఆ తరువాత లోకంలో కథలకు అభావమే నేమో అనిపిస్తుంది.

ఇదంతవరకూ నిజమోగానీ కమలాకరం ఆశించినట్టుగా అతనికి పదిరోజుల్లో ప్రమోషనే గనుక లభ్యమై వుండినట్టయితే, యిప్పుడిక్కడ కథంటూ ఒకటి సంభవించడానికి ఆస్కారమే లేదు.

కమలాకరానికి ప్రమోషను రాలేదు!

ఆఫీసులో ఏర్పడిన ఖాళీకి కమలాకరాన్ని ప్రమోట్ చేయడానికి బదులు, మరోకచోటునుంచీ ఒక ఉద్యోగిని ఆస్థానానికి బదిలీ చేశారు.

ఆఫీసరుగారు కమలాకరాన్ని తనగదిలోకి పిలిపించి "మనలాంటి ఉద్యోగులు ఆశాభంగానికి తట్టుకోవలసి వుంటుంది కమలాకరం! కానీ నువ్వెందుకు పెద్దగా విచారం పెట్టుకోవలసిన అవసరం లేదు. కాళ్ళకు చుట్టుకున్న పాము కరవక మానదు! నీపేరు లిస్టులోవుంది. ఎప్పుడో ఒకప్పుడు నీకు తప్పకుండా ప్రమోషను వస్తుంది" అన్నారు.

సూర్యాస్తమయం తర్వాత చెన్నుదొరగిన పద్మాకరంలా ఆ వార్త విన్న కమలాకరం ముఖం చిన్నబోయింది.

"ఏముఖం పెట్టుకుని నేను పద్మావతిని చూడను" అని లోలోపలే బిట్టు వాపోయాడు కమలాకరం.

కానీ ముఖం తప్పించుకుని తిరగడానికి మరోకరూ, మరోకరూ గాదు! స్వయానా అర్థాంగి! సాయంత్రం ఎనిమిది గంటలకైనా యింటికి వెళ్ళక తప్పలేదు కమలాకరానికి!

"ఈయన యుద్ధంలో ఓడిపోయి వచ్చిన సేనానిలా వున్నారేమా?" అనుకుంది పద్మావతి.

కొండ కొమ్ముమీద నిలబెట్టిన పద్మావతిని హఠాత్తుగా లోయలోకి తోసివేయలేక పోయాడు కమలాకరం. చేతినిపట్టుకుని నిండు చెరువులోకి తీసుకెళ్ళినట్లు ఆమెను నిరాశలోకి మెల్ల మెల్లగా నడిపించుకుని వెళ్ళాడు. అందుచేత అసలు విషయాన్ని వివరించి చెప్పడానికి అరగంటసేపు పట్టింది.

ఈ అరగంటసేపట్లో పద్మావతి ముఖాన శుక్లపక్షం కళలుమార్చుకుంది. చిట్టచివర అక్కడ నిండు అమావాస్య నెల నాటుకపోయింది.

వేదనలతో, వేడినిట్టూర్పులతో భార్యాభర్తల కా రాత్రి గడచిపోయింది.

తెల్లవారుజామున కాసేపు నిద్రపోయి లేచిన తర్వాత వాళ్ళకా వేదన కాస్తా వుపశమించినట్టే కనిపించింది.

కానీ పుండుపైన కారం చల్లడానికి సంఘమంటూ ఒకటి తమచుట్టూవున్నదన్న సంగతి వాళ్ళకప్పటికి అంత స్పష్టంగా తెలియదు. ఒకవేళ తెలిసినా 'బాధలో బాధ! దాని లెక్కేమిటి?' అనే వాళ్ళు తలపోశారు.

కానీ పుండువల్ల కలిగే బాధకంటే, దానిపైన కారం చల్లడంవల్ల కలిగే బాధే దుర్భరమన్న సంగతి ఆకళించుకోడానికి వాళ్ళకెంతో కాలం పట్టలేదు!

ప్రమోషను రాబోతున్నదన్న విషయానికి మల్లేనే, అది రాలేదన్న విషయాన్ని

అధైర్యపడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX — ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టర్ రత్నంసన్స్, (Estd 1904) మలకపేట బిల్డింగ్సు, హైదరాబాద్ - 2. (దక్కన్)

గూడా ముమ్మందుగా పసిగట్టి, పనిగట్టుకుని ఆ వార్తను ప్రచారం చేసిపెట్టిన ఘనత మళ్ళీ ఎదురింటి సుందరమ్మకు, ప్రక్కయింటి పార్వతమ్మకే దక్కింది.

పదకొండుగంటలకు కమలాకరం భోజనం చేసి ఆఫీసుకు వెళ్ళిపోయినతర్వాత, పద్మావతి చాపమీద పడుకుని ఏదో చదువుకోడానికి వుద్యమిస్తుండగా "ఏమిటమ్మోవ్ పద్మావతీ! ఏదైనా డిటెక్టివు నవలలున్నాయా" అంటూ లోపలికి వచ్చింది సుహాసిని సుహాసిని చిదానందంగారి భార్య

పద్మావతి తెల్లబోయి "అబ్బే, నేను డిటెక్టివు నవలలు చదవనుగదండీ!" అంది.

"పోనీ గానీ మీకు వంటలక్కతో అవసరముందన్నావట! సుందరమ్మ చెప్పింది. నా ఎరుకలో ఒకావిడ ఎక్కడైనా పనిచూపించమని వేధించుకతింటోంది. మీకు కావలసి వసే రేపటినుంచె ఏర్పాటుచేస్తాను."

"అబ్బే, మాకు వంటలక్క ఎందుకండీ!" మోకాళ్ళమీద తలానించుకుని చాపపైన గీతలుగీస్తూ అంది పద్మావతి.

"ఏమోలే! ఒకమాట డిగి చెబుతా నన్నాను. ఐతే డిటెక్టివు నవలలు లేవన్నావు గదూ! వెళ్తానుమరి. ఎలాగూ రేడియో వుంది గదా! వింటూ కూచుంటాను."

వెళ్ళిపోతున్న సుహాసినిని చూస్తూ అలాగే బొమ్మలా కూర్చుండిపోయింది పద్మావతి ఈమె తనను వెదుక్కుంటూ వచ్చింది నిజంగా డిటెక్టివు నవలలకోసమేనా! కాదు. తను అలాటి నవలలు చదవదని ఈమెకు రూఢిగా తెలుసు. ఈమె వచ్చింది—ఒకటి, నీది వంటలక్కను పెటుకునే ముఖమేనా అని దెప్పిపొడవడానికి—రెండు, తమకు రేడియో వుందన్న విషయం తనకు జ్ఞాపకం చేయడానికి!

ఆరోజు రాత్రి పదిగంటలప్పుడు ఎవరో తలుపు తటుతూవుండడం విని, కమలాకరం గబగబా వెళ్ళి తలుపు తీశాడు.

మెట్లమీదనిల్చున్న యువకుడు "నేను అత్యవసరంగా గుంటూరులో మా బంధువులతో మాటాడాలిసార్! మీ యింట్లో ఫోను వుందిగదండీ!" అన్నాడు.

"మేము ఫోను పెట్టించుకోలేదండీ" అన్నాడు కమలాకరం.

"అలాగా! మన్నించండిసార్! ఎవరో రాంగ్ యిన్ఫర్మేషన్ యిచ్చారు" అంటూ అతడు తలవంచుకుని చరచరా వెళ్ళిపోయాడు.

అతడిలా అడిగినందుకే కాదు గానీ, ఈ దృశ్యాన్ని ఎదురింటి శ్రీమన్నారాయణ కిటికీలోనుంచీ చూస్తున్నందుకు నిలువునా కృంగిపోయాడు కమలాకరం.

అంతటితో ఏమయింది! నాలుగునాళ్లు గడచిపోయిన తర్వాత ఓ రోజు సాయంత్రం ఆరుగంటలకు ఓ కంపెనీ ఏజంటు మోటర్ సైకిలు పైన హుటాహుటిగా వచ్చి కమలాకరంతో భేటి అయ్యాడు ఏమిటి, ఎందుకు అని ప్రశ్నిస్తూ వుండగానే అతను కమలాకరాన్ని వీధిలోకి లాక్కొచ్చి "చూచారా సార్! ఇది సైకిలు! ఎంత గంభీరంగా వుందో చూచారూ! కొనుగోలుదార్ల సౌఖ్యార్థం ఈ ఉగాదిపండుగదాకా వెలలో 10% తగ్గించాము. పెట్రోలు ఖర్చు చాలా తక్కువ. మీరు సైకిల్లో వెళ్తున్నట్టు వుండదు. రెక్కలు గట్టుకుని గాలిలో పరతెంచి నట్టుంటుంది. అందుకే మన తెలుగు దేశానికి సంబంధించినంతవరకూ దీనికి 'పంచకల్యాణి' అని పేరు మార్చాలనుకుంటున్నాము" అంటూ ఉపన్యాసం ప్రారంభించాడు.

సదరు ఉపన్యాసాన్ని వినడానికీ, సైకిల్ని చూడానికీ దోషిలా నిల్చున్న కమలాకరాన్ని చూపుల తూపులతో గుచ్చడానికీ అక్కడొకగుంపు ప్రోగైంది.

పబ్లికు ప్రాసిక్యూటరుకు మల్లే గడగడా వాగేస్తున్న ఆ ఏజంటు కడ్డుతగిలి, ఓ పెద్ద మనిషి, నేరస్తుని తరపున వకాలత్తు పుచ్చుకున్న న్యాయవాదికి మల్లే "ఈయన మోటర్ సైకిలు కొనదలచుకున్న మాట నిజమేనండీ! కానీ పరిస్థితులు అనుకూలించలేదు అందువల్ల ప్రస్తుతం దిన్ని కొనడమనే ప్రసక్తే లేదు. మీరు సెలవు తీసుకోవచ్చు" అని నచ్చచెప్పాడు 'ఓస్, యింతేనా!' అన్నటు ఆ ఏజంటు కమలాకరాన్ని ఒకటి రెండుసార్లు ఎగాదిగా చూచి, చెవులు జాడించుకుని సైకిలు పైకెక్కి వెనుదిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి పడుకోడానికి ముందుగా వాలు కుర్చీలో మేనువాల్చి పెకప్పుకేసిచూస్తూ, 'అబ్బబ్బ, ఈ లోకులకంటే యినుపముక్కలకొరుకే నయం!" అన్నాడు కమలాకరం.

"మెల్లగా అంటున్నారా ఆ మాట! వీధిలో తల చూపించలేక పోతున్నానంటే నమ్మండి! బాబ్బాబూ! మీకు పుణ్యముంటుంది. రెండు మాసాలు సెలవు పెట్టేయండి! మనం వూరికి వెళ్ళిపోదాం" అంది పద్మావతి.

సమయానికంత మంచి సలహా యిచ్చినందుకు భార్యను కృతజ్ఞతాపావితమయిన చూపులతో అభిషేకించి, మౌనంగానే అభినందించుకున్నాడు కమలాకరం!

3

కాలచక్ర పరిభ్రమణంలో రెండు నెలలంతా ఎంత? చూస్తూ చూస్తూ వుండగానే ఆరెను వారాలు యిటే దొర్లిపోయాయి. కమలాకరం మళ్ళీ ఉద్యోగ బాధ్యతల్ని స్వీకరించడానికి ఇంక రెండుమూడు రోజు కంటే వ్యవధి లేదు.

"అదేమిటె పద్మా! నీ వాలకం చూస్తుంటే నువ్విప్పుడు నాతో బయల్దేరే వుద్దేశంతో వున్నట్టు లేవే!" అన్నాడు కమలాకరం

పద్మావతి కాసేపు గుణిసి "ఆ ఇ యింట్లో కాపురం చేయలేనండీ!" అంది.

"అయ్యయ్యో, అదేం మాట పద్మా! ఇంట్లో ఆ త్రిమూమల ఆరడి, ఆడబిడ్డల పో వున్నట్లు మాట్లాడుతా వేమిటి! ఇంకా వీధిలో కాపురంచెయ లేనని చెప్పు, ఒప్ప కుంటాను."

"అదేనండీ అదే! నే నిలా చెప్పబో అలా చెప్పేశాను."

"ఇంతకూ ఇప్పుడేం చేయాలో అ మాత్రం చెప్పవు!"

"ఇంకేం చేయగలమండీ! యిల్లు మార్చే యాలి."

"రైటో! సలహా చెబితే నువ్వే చెప్పా పద్మా! నేనూ ఆలోచిస్తున్నాను..."

"తరువాత తీరిగా పొగడవచ్చుగానీ, మీర క్రొత్తగా చూడబోతున్న యిల్లు దాకంవా వీధికి ఒక మైలు దరిదాపులో వుండగూడదు.

"అలాగే, అలాగే" కృతనిశ్చయంతో అన్నాడు కమలాకరం.

నగరారణ్యాల్లో అద్దెకొంపకోసం వేటా విద్యలో ఓనామాలైనా రానివ్యక్తి కమల కరం. కానీ ఆవిద్యలో ఘటికుడైన ఓమిత్రు తో డ్పాటువల కమలాకరానికి పట్టణమునుం విసిరి వేయబడినట్టున్న ఓమూరు మూలపేటలో ప్రాకారకుడ్యమూ, చిన్న పూలతోట వంటగది, బాత్ రూమూ గాక మూడుగదులూ ఓహోలు వరండాలతో చిన్న బంగళావున్న యిల్లొకటి కుదిరింది.

కార్లు ముక్క చేరగానే, ఫోర్డు కంపె వారికారులా పరతెంచివచ్చిన పద్మావ ఆయింటిని చూచి మురిసిపోయింది.

"ఎంతబాగుందండీ! చాలాబాగుంది. చే 'బావికూడా యింట్లోనే! కావాయి గిరాం అంటూ వీధిలో బడిగాపులు పడవలసి అవసరమే లేదు నేను పదిగంటలకలా వం ముగించేస్తాను. మీరు భోజనంచేసి ఆఫీసుకి వెళ్లండి. నేను తలుపు గడియ వేసుకు

(46-వ పేజీ చూడుడు)

క్లినెడెక్స్
గజ్జి, దురదలు, పుండ్లు మొ॥
చర్మవ్యాధులకు దివ్యాంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-30.

కామాక్షి

హైద్రాబాదు నవాబాయన! కోట్లకొలది కాసులు ఖజానాలో మూలుగుతున్న ప్రభువు! అంచేత కోపం అంతా దిగమింగుకున్నారు ఎవళ్లమటుకి వాళ్ళు.

కాని కామాక్షిమాత్రం ఊరుకోలేదు; కుక్కకాటుకి చెప్పుదెబ్బలాగ నవాబుకు సమాధానం చెప్పింది. అందమంటే లేదుగాని, గడుసుదనానికీ, తెలివితేటలకూ ఏమంత తక్కువ కామాక్షి?

"ప్రభూ, ఒక్క సరస్వతీదేవి మాత్రమే గుడ్డికాదు; లక్ష్మిదేవి కూడా గుడ్డిదే!" అన్నది.

"హేంమ్టి? లచ్మిదేవి ఖూడా గుడ్డిధే?" అని ఉగ్రుడైనాడు నవాబు.

"చిత్తం ప్రభూ! కాకపోతే, తమవంటి కుంటివారిని ఆశ్రయించి ఇంతటి గొప్ప ఐశ్వర్యం ఇవ్వడమేమిటి? గుడ్డిది కనుకనే ప్రభువుల కుంటికాలు ఆమె గమనించలేకపోయింది!" అన్నది నిర్భయంగా.

ఈ ఎత్తిపొడుపుకి నవాబుకి ఎక్కడలేని రోషం వచ్చింది. ఐతేం? తప్పంతా తనదే గనుక నోరెత్తలేకపోయాడు. ★

★ సంఘజీవి ★

(23-వ పేజీ చూడండి)

ఏవైనా పుస్తకాలు చదువుకుంటాను. లేదా లేసులుఅల్లుకుంటాను. అదికాదంటే కాసేపు నిద్రపోతాను. మీరు అయిదుగంటలకల్లా యింటికొచ్చేస్తారు. కాఫీ తీసుకున్న తర్వాత మనం ఊరిబయటగా షికారెళ్తాము. రాత్రి భోజనమైన తర్వాత, వెన్నెల రాత్రయితే హాయిగా ఆకాశంలోకి చూస్తూ కూర్చోడానికి, ఎలాగూ డాబా వుండనే వున్నది. ఈ యింట్లో మనం తిన్నా, తినకపోయినా అడిగేవాళ్ళు లేరు..."

"నీకూ నీవారు లేరు, నాకూ నావారు లేరు...ఛల్ మోహనరంగ! అని పాటను సవరించుకోడం లెస్స" అన్నాడు కమలాకరం నవ్వుతూ.

పద్మావతి వరాండాలో నిలబడి ఆ వీధివైపు చూచింది. ఇది నాగంవారి వీధిలా లేదు. ఇండ్లు అక్కడొకటి, యిక్కడొకటీ చెల్లాచెదరుగా వున్నాయి. కానీ ఈ ఎదురింటో ఒక సుందరమ్మక్క, ప్రక్కయింట్లో ఒక పార్వతమ్మ పిన్ని, ఆ పెంకుటింట్లో ఒక సుహాసిని వుండరనుకోడానికి వీల్లేదు. ఈ అమ్మలక్కలు మొదట మొదట ఎంతో అప్యాయతగా స్నేహానికి రాదీస్తారు. ముక్కూ నోచ్చినా ముఖం వాసినా పరామర్శల వర్షం కురిపించి, ఆత్మీయతను ఒలకబోస్తారు. దినాలు గడిచినకొద్దీ వీళ్ళ అసలు బండారం బయటపడుతుంది. బాబూ! వీళ్లకొక నమస్కారం. ఇందాకా జరిగిన కాస్తి చాలు!

"ఏమిటి పద్మా! చాలా తీవ్రంగా ఆలోచిస్తున్నావు?" అన్నాడు కమలాకరం.

"అఖ్ఖే ఏముంది? వీళ్ళ కందరికీ మనం బోనులో పడనున్న కొత్త జంతువులకు మల్లే కనిపిస్తున్నామేమో! అప్పుడే కిటికీలు తెరచుకుని మనల్ని చూడ్డానికి సిద్ధమయ్యారు. అమ్మో! వీళ్ళ ఆటలు నాదగ్గరేం సాగవు! మీరు లోపలికి వచ్చేయండి" అంటూ పద్మావతి బిరబిరా లోపలికి వెళ్లిపోయింది.

కమలాకరం తెల్లబోయి "అదేమిటి పద్మా! వీళ్ళపైన కత్తు గట్టినట్టు మాట్లాడేస్తున్నావు?" అన్నాడు.

నాబాధ మీకేం తెలుసు నన్నట్లు పద్మావతి భర్తవైపు అదోమాదిరిగా చూచింది.

పోనీలే, నాకెందుకు లెమ్మనుకున్నాడు కమలాకరం.

కానీ పద్మావతి చిత్తప్రవృత్తిలో వస్తున్న ఈచిత్రమైన మార్పుయొక్క విశ్వరూపాన్ని గమనించినకొద్దీ కమలాకరం మాటిమాటికీ విస్తుపోవలసి వచ్చింది.

"ఇంతకు మునుపు ఎక్కడుండేవారమ్మాయ్?" అని ఎదురింటావిడ ప్రశ్నిస్తే, పద్మావతి "అదేమిటండీ! అలా అడుగుతున్నారు. మనుషులన్న తర్వాత ఊళ్ళో వుండక అడివిలోవుంటారా" అని సమాధానమిచ్చింది.

"మీ వారి ఉద్యోగ మేమిటండీ?" అని ఎవరో అడిగితే "ఉదరపోషణకై వుద్యోగమైతే ఏమిటండీ? ఏదో ఒకటి" అంటూ పుల్లవిరిచినట్లు బదులు చెప్పింది.

"ఏమిటమ్మాయ్! కాస్తా తలుపు తెరవకూడదూ! ఎంతసేపూ నాలుగు గోడలమధ్య ఖైదిలా కూర్చుంటావెందుకూ?" అంటూ కడపదాకా వచ్చిన వాళ్ళని "ఒంట్లో ఏమీ బాగుండడం లేదండీ! డాక్టరుగారు విశేషంగా మాట్లాడగూడదన్నారు" అని చల్లగా సాగనంపింది.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ సరియైన దర్యానుగురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోసు కార్డుపైన నీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డువ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగటా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

"నిష్కారణంగా వీళ్ళతో విరోధం కొని తెచ్చుకుంటున్నావేమో పద్మా!" ఓ రోజు కమలాకరం బాధగా అన్నాడు.

"వీళ్ళతో స్నేహంగా వుంటే మనకు ఒరిగేదేమిటి, లేకుంటే తరిగేదేమిటి? మనం ఈ యింటికి కాపురమొచ్చి ఒక నెలరోజు లవుతాయి గదా! వీళ్ళకు మనం యింతకు మునుపు ఎక్కడుండే వాళ్ళమో తెలియదు. మీరుచేస్తున్న వుద్యోగమేమిటో తెలియదు. అసలు నాపేరేమిటో తెలియదంటేనమ్మండి తెలుసుకోవాలన్న కుతూహలం వున్నప్పటికీ నన్ను ప్రశ్నించడానికి వీళ్ళకు గుండెల్లేవు. నేను పెడసరంగా తప్ప మరోక విధంగా బదులు చెప్పనన్న సంగతి వీళ్ళకు బాగా తెలిసిపోయింది. నాకిప్పుడెంతో హాయిగా వుంది" అంటూ పద్మావతి విజయగర్వంతో నవ్వింది.

4

కానీ జీవితం ఎల్లకాలమూ హాయిగానే గడచిపోదు!

ఓ రోజు ఉదయం పదిగంటలకే ఆఫీసుకు వెళ్ళిన కమలాకరం పన్నెండుకల్లా యింటికి తిరిగి వచ్చేశాడు

"ఏమిటండీ! ఏం జరిగింది?" అంటూ పద్మావతి కంగారు పడిపోయింది.

"మరేం భయపడకు పద్మా! శుభవార్త చెప్పిపోదామని రెక్కలు గట్టుకుని యిలా రివ్వున వచ్చేశాను. మనకు ప్రమోషను వచ్చేసింది! ఆఫీసరుగారు స్వయంగా పిలిచి ఆర్డరు చేతికిచ్చారు." అంటూ కాగితాన్ని జేబులోనుంచీ పైకితీసి గాలిలో రెపరెపలాడించాడు కమలాకరం.

"నిజంగా?" కళ్ళు ఆకర్ణాంత విశాలాలై పోతుండగా ఆశ్చర్యంతో ప్రశ్నించింది పద్మావతి.

"నిజం నిజం! నువ్వు తీరిగ్గా ఆశ్చర్యపడుతూ కూచో! నేను అయిదు అయిదున్నరకల్లా వచ్చేస్తాను" అంటూ కమలాకరం సైకిలుపైన తుర్రున వెళ్ళిపోయాడు.

పద్మావతి నిలువుటద్దం ముందు నిల్చుని తన సౌందర్యానికి తనే మురిసిపోయింది. ఆ తరువాత పెళ్ళయిన క్రొత్తలో జంటగా తీయించుకున్న ఫోటోను గుండెల కదుముకుని ఏదో మధురగీతిక పాడుకుంది. కుర్చీలో కూర్చుంది. ఈజీచేర్ లో పడుకుంది. ఉండి ఉండీ యిల్లు నలుమూలలా కలయతిరిగింది...

పది పదిహేను నిమిషాలిలా అవస్థపడిన తర్వాత,—పట్టరానంత ఆనందాన్ని, ఏనుగెక్కినంత సంబరాన్ని యిలా నాలుగు గోడల మధ్యకుదించి వుంచడం ఆమెకు దుస్తరంగా తోచింది-పద్మావతి ధనుర్యుక్తమైన బాణంలా రివ్వున వీధిలోకి వచ్చేసింది.

ఎదుటింటావిడ సంచి చేతబట్టుకుని మెట్లు దిగి వీధిలో అడుగుపెడుతోంది.

"ఏమండీ పిన్నిగారూ! బజారుకు వెళ్తున్నారేమిటి" అంటూ ఆప్యాయంగా పలకరించింది పద్మావతి.

"ఏం బజార్లోలే తల్లీ? మా బ్రతుకే బజారులా వుంది" అంటూ ఎదురింటావిడ ముఖం త్రిప్పుకుని విసవిస నడచిపోయింది.

చింత నీళ్ళు చిలకరించినట్టుగా పద్మావతి ముఖం ముకుళించుక పోయింది. కొండంత ఉత్సాహం నేలమట్టానికి అణగారిపోగా ఆమె గిరుక్కున వెనుదిరిగింది-అయ్యో తను చేసింది చాలా ఘోరమైన పొరబాటు. తన యిష్టాయిష్టాలకు అనుగుణ్యంగా ఒకప్పుడు తనతో ప్రసక్తి కలిగించుకుని, మిగిలినప్పుడు దూరంగా వైదొలిగి వుండడానికి లోకులు తనచేతి కీలుబొమ్మలుగారు. వాళ్ళు మైత్రి నెరపుతారు. కలహిస్తారు. అసూయపడతారు. గౌరవిస్తారు. పదిమందిలో తనూ ఒకర్తెగా మెలగదలచుకున్నంతవరకూ స్నేహమో, విరోధమో, అసూయో, గౌరవమో ఎప్పుడేది ఎదురైతే అప్పుడు దాన్ని స్వీకరించడానికి సిద్ధంగా వుండక తప్పదు! అలా కాదనీ తను లోకుల్ని తృణీకరిస్తే, వాళ్ళు తన వ్యక్తిత్వాన్ని గుర్తించడానికే నిరాకరిస్తారు!

"అవును, యిప్పుడు నాకు విధింపబడిన శిక్ష యిదే!" అనుకున్నది పద్మావతి.

ప్రమోషను వచ్చిన పదిరోజులకే కమలాకరం రేడియో కొన్నాడు. కంతుల మేరకు డబ్బు చెల్లించడానికి ఒప్పందమై మోటర్ సైకిలుకూడా కొనుక్కున్నాడు. ఐతే రేడియోగానీ, మోటర్ సైకిలుగానీ సంతృప్తినీ, సంతోషాన్నీ యింటిలోపలికి వెంటబెట్టుక రాలేకపోయాయి—సంతోషమూ, సంతృప్తీ డబ్బిస్తే బజార్లో దొరికే వస్తువులు గావు.

కమలాకరానికి ప్రమోషను వచ్చినమాట నిజమే! కానీ ఆ ప్రమోషనుమూలంగా లభ్యంగావలసిన ఆనందం మాత్రం ఆకాశకుసుమంలా అంతంతదూరంలోనే వుండి పోయింది. దీన్నే మరోకవిధంగా చెప్పుకో వచ్చు—వ్రతం నెరవేరింది, కానీ ఫలం మాత్రం దక్కలేదు!

5

అద్దెయింటికోసం మళ్ళీ సాళంవారి వీధిలోనే అన్వేషణ ప్రారంభించిన కమలాకరం "ఇప్పుడున్న యింటికేమండి?" అని ప్రశ్నించిన పరిచితులందరికీ "అబ్బే! అది దయ్యాల కొంపండీ! రాత్రుల్లో గంగాళాలు దొర్లుతాయి! డాబాపైన రాళ్ళు పడతాయి! పెట్టిన వస్తువు పెట్టినచోట వుండదు" అంటూ దీనంగా ప్రత్యుత్తరమిచ్చాడు! ★

★ అపశ్రుతి ★

(31-వ పేజీ తరువాయి)

యింటికివచ్చి పాఠం చెప్పుకుంటాను. సంగీతమంటే నాకు ప్రాణం. నా చేతిలో వీణె పలుకుతుంది గానీ, గొంతెత్తి పాడే శక్తి నాకు లేదు. గాత్రం మీదగకే నేర్చుకోవాలని ఆశపడుతున్నాను. అన్నయ్య మీకు చెప్పేవుంటాడు యీ విషయం." ఆమె ఆవేశంతో మాట్లాడుతుందేమో అనిపించింది. మధుమూర్తి తలెత్తి ఆమెవంక చూశాడు. ఆమె కళ్ళు విశాలంగా, అమాయికంగా వున్నాయి. దీనంగా, నా మాట వినవూ అన్నట్లు పలుకరిస్తున్నాయి.

"నిజం మాస్టరుగారూ, మీరు గట్టిగా కాదంటే నేను ఎప్పుడో నేర్చుకున్న ఆ అపశ్రుతుల వీణనే వాయించుకుంటాను" అన్నది. మధుమూర్తి నవ్వాడు—నాకు ఉద్ధరింపా అన్నట్లు. కానీ—పాపం ఏమి అపచారం చేసింది యీ పిల్ల? ఎందుకు వెనుదీస్తోంది మనస్సు.

కానీ—"రేపు సాయంకాలం నుంచి ప్రారంభిస్తాను. నీ వీణె పంపు. చూస్తాను" అన్నాడు.

* * *

యామినికి పాఠం చెప్పడం సులువు అనిపించింది, మధుమూర్తికి. ఆమె కంఠంలోని మార్దవం అతన్ని ఆశ్చర్యపరిచేది. సునాయాసంగా వంపులు తిరిగేది ఆ కంఠం. లోకమంతా ఏదో యాతనల్లో పడివుంటుంటే, నాకు అవేమీ లేవుసుమా అన్నట్లు, చిరునవ్వుతో పాడుతున్నట్లుండేది ఆమె కంఠం. మధుమూర్తి స్వరం అందివ్వడం ఆలస్యం. సన్నని ఆమె వ్రేళ్ళు వీణె మెట్లమీద పాకేవి, మెత్తని ఆమె కంఠం మధురంగా పలికేది.

ఆమె పాడుతుంటే తఱచి తఱచి ఆమె చూపులను పరీక్షించేవాడు మధుమూర్తి. భక్తి గౌరవం, ఏదో ఆకాంక్షవుండేవి ఆమె సజల నయనాల్లో. ఆమె చూపులు చలిస్తున్నా వాటిలో అమాయకత్వం ప్రస్ఫుటిత మయ్యేది. ఆమెకు పాఠం చెబుతుంటే అనుకోకుండా సుందరి జ్ఞాపకం వచ్చేది మధుమూర్తికి. ఆమె అతని ఆలోచనల్లో పవిత్రంగా, దేవతాత్వం మూర్తీభవించినట్లుండేది. సుందరిని గురించిన భావాలు చల్లనివి మనస్సుకి ప్రశాంతత నిచ్చేవి. తన పుత్రికను వివాహంచేసి అత్తవారింటికి పంపి, ఆమె